క్లుప్తంగా

సర్పంచుల చాంబరు అధ్యక్షురాలిగా ఉషారాణి

దేవరపల్లి: సర్పంచుల చాంబరు గోపాలపురం నియోజకవర్గం అధ్యక్షురాలిగా దేవరపల్లి మండలం సంగాయిగూడెం సర్పంచ్ కరుటూరి ఉషారాణి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నల్లజర్ల మండలం ప్రకాశరావుపాలెంలో జిల్లా అధ్యక్షుడు లక్ష్మణరావు అధ్యక్షతన శుక్రవారం జరిగిన జిల్లా చాంబరు సమావేశంలో గోపాలపురం నియోజకవర్గంలోని నాలుగు మండలాల అధ్యక్షులు, నియోజకవర్గం అధ్యక్షుడి ఎన్నిక నిర్వహించారు. ఈ ఎన్నికల్లో నియోజకవర్గ అధ్యక్షురాలిగా ఉషారాణి, మండల అధ్యక్షుడిగా కృష్ణంపాలెం సర్పంచ్ నాయుడు దుర్గాప్రసాద్ ఎన్నికయ్యారు.

జగనన్న కాలనీలో వసతులు

దేవరపల్లి: స్థానిక జగనన్న లేఅవుట్‌లో జరుగుతున్న గృహ నిర్మాణాలను శుక్రవారం ఎంపీపీ కేవీకే దుర్గారావు, అధికారులు పరిశీలించారు. లేఅవుట్‌లో పర్యటించి లబ్ధిదారులతో మాట్లాడారు. విద్యుత్, నీరు, రోడ్లు సదుపాయం కల్పిస్తున్నట్టు ఆయన తెలిపారు. సుమారు 30 ఎకరాల్లో 1100 గృహాలు నిర్మిస్తున్నారని తెలిపారు.

అన్ని రంగాల అభివృద్ధే ధ్యేయం



సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ రాంబాబు

నిడదవోలు: అన్ని రంగాల అభివృద్ధే ధ్యేయంగా తమ బ్యాంకు ఆవిర్భవించిందని కనకమహాలక్ష్మి కో–ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ కొమ్మారెడ్డి రాంబాబు అన్నారు. పట్టణంలో బ్యాంకు నిడదవోలు శాఖ కార్యాలయంలో శుక్రవారం ఖాతాదారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ రాంబాబు మాట్లాడుతూ ఇక్కడ గతంలో రామకృష్ణ కో–ఆపరేటివ్ బ్యాంకుగా ఉండే శాఖను తమ బ్యాంకులో కలుపుకొని కార్యకలాపాలు నిర్వహిస్తున్నామన్నారు. ఖాతాదారులకు తమ బ్యాంకు ద్వారా మరిన్ని వినూత్న సేవలు అందిస్తుందన్నారు. బ్యాంకు స్థాపించి 24 ఏళ్లు పూర్తి చేసుకుందని, జిల్లాల్లో 28 శాఖలను ఏర్పాటు చేసుకున్నామన్నారు. ప్రస్తుతం 17,300 మంది సభ్యులతో రూ.1326 కోట్ల వ్యాపారంతో అర్బన్ కోఆపరేటివ్ రంగంలోనే ముందంజలో ఉందన్నారు. అనంతరం ఖాతాదారుల సందేశాలను అడిగి తెలుసుకున్నారు. ప్రముఖ ఖాతాదారులను బ్యాంక్ చైర్మన్ సత్కరించారు. ఈ సమావేశంలో బ్యాంక్ డైరెక్టర్ బంగారు పుల్లయ్య, ముఖ్య కార్యనిర్వాహణాధికారి కేఎస్ శ్యామ్‌కుమార్, రీజినల్ మేనేజర్ సింహాచలం, నిడదవోలో బ్రాంచి మేనేజర్ మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

సచివాలయాలకు క్రీడా కిట్లు

కొవ్వూరు: ఆడుదాం ఆంధ్రా క్రీడాకారులకు అందించాల్సిన క్రీడా కిట్లు సచివాలయాలకు చేరాయి. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం 19 గ్రామ సచివాలయాలకు క్రీడ సామగ్రి, వివిధ ఆటలకు సంబంధించిన కిట్లను ఎంపీపీ కాకర్ల సత్యనారాయణ(నారాయుడు) శుక్రవారం చేతుల మీదుగా ఆయా పంచాయతీ కార్యదర్శులకు అందజేశారు. క్రికెట్, వాలీబాల్, షటిల్ బ్యాండ్మింటన్, టెన్నికాయిడ్‌తో పాటు ఇతర క్రీడా సామగ్రి మంజూరయ్యాయని ఎంపీడీవో కె.సుశీల తెలిపారు. ఒక్కో సచివాలయానికి మూడు చొప్పున క్రికెట్ కిట్లను అందజేశారు. నియోజకవర్గ కో–ఆర్డినేటర్ ఎస్.నాగరాజు, పీడీలు ఆర్.సురేష్, ఎస్.భాస్కర్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీశైలం యాత్రకు ప్రత్యేక సర్వీస్

నిడదవోలు: కార్తిక మాసం సందర్భంగా నిడదవోలు ఆర్టీసీ డిపో నుంచి ఈనెల 15న రాత్రి 8 గంటలకు శ్రీశైలం యాత్రకు ప్రత్యేక బస్సు సర్వీస్ నడుపుతున్నట్టు డిపో మేనేజర్ శ్రీరామ్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీశైలం నుండి తిరుగు ప్రయాణంలో త్రిపురాంతకంలో బాలత్రిపుర సుందరి అమ్మవారు, కోటప్పకొండ విశ్వేశ్వరుడు, విజయవాడ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకుని తిరిగి నిడదవోలు చేరుకుంటుందన్నారు. ఈ యాత్రకు టికెట్ రూ.1520 ధర నిర్ణయించారు. టిక్కెట్స్ కావాల్సిన వారు డిపో కంట్రోల్ పాయింట్‌లో సంప్రదించాలన్నారు. మరిన్ని వివరాల కోసం 7382905797 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

ఆశా వర్కర్ల సమ్మె విరమణ

దేవరపల్లి: కృష్ణంపాలెంలో అనారోగ్యంతో ఏడాది క్రితం మృతి చెందిన ఆశా వర్కర్ రమాదేవి కుటుంబానికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో దేవరపల్లి మండలంలోని ఆశా వర్కర్లు చేపట్టిన సమ్మె శుక్రవారం విరమించారు. 11 రోజులుగా అనంతరం ఎమ్మెల్సీ షేక్ సాబ్జి, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ సంధ్య, డీఎంఓ అభిషేక్, డీపీఎం అర్జున్, డాక్టర్ సాంబశివరావు, ఆశ వర్కర్లతో చర్చలు జరిపారు. రమాదేవి కుటుంబంలో ఆశా వర్కర్ ఉద్యోగం ఇవ్వాలని, ఆమె తల్లి అనారోగ్యంతో బాధపడుతున్నందున ఆర్థిక సాయం అందజేసి ఆదుకోవాలని ఆశా వర్కర్లు అధికారులను కోరారు. రమాదేవి కుటుంబానికి న్యాయం చేస్తామని, కుటుంబంలో అర్హత ఉన్న వారికి ఆశా వర్కర్ ఉద్యోగం ఇస్తామని అధికారులు లిఖిత పూర్వకంగా హామీ ఇవ్వడంతో ఆశా వర్కర్లు సమ్మె విరమించారు. సమ్మె శిబిరాన్ని సందర్శించిన టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి మద్దిపాటి వెంకట్రాజు రమాదేవి తల్లి వైద్యం నిమిత్తం రూ.25 వేలు ఆర్థికసాయం అందజేస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ, సీపీఎం నాయకులు పాల్గొన్నారు.

జగన్‌తోనే సుస్థిర పాలన

- ఎమ్మెల్యే తలారి వెంకట్రావు
- ఉత్సాహంగా ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం
- పోతవరంలో పల్లెనిద్ర



పోతవరంలో పార్టీ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే తలారి



నిడదవోలు పట్టణంలో పథకాల బుక్‌లెట్ అందిస్తున్న మున్సిపల్ చైర్మన్ ఆదినారాయణ



ఉండ్రాజవరంలో బోర్డును ఆవిష్కరిస్తున్న సుబ్బారావు



మల్లవరంలో సచివాలయం వద్ద డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు

నల్లజర్ల: రాజకీయాలకు అతీతంగా నిష్పక్షపాత పాలన అందిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోని రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే తలారివెంకట్రావు అన్నారు. శుక్రవారం పోతవరం –1 సచివాలయ పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం సర్పంచ్ నూతికుర్తిలక్ష్మణరావు అధ్యక్షతన జరిగింది. తొలుత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంక్షేమాభివృద్ధి డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమాన్ని సమపాళ్లలో ముందుకు తీసుకెళుతూ గ్రామాల్లో ప్రజల జీవప్రమాణాల మెరుగు కృషి చేస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ప్రజల ఆశీర్వాదం బలంగా ఉందన్నారు. పోతవరంలో నిర్మాణం పూర్తయిన జగనన్న ఇళ్లకు శుక్రవారం సాయంత్రం విద్యుత్ సర్వీసులు అమర్చి సరఫరాను ఎమ్మెల్యే తలారి ప్రారంభించారు. ఇందుకు దాదాపు రూ.75లక్షలు ఖర్చుయినట్టు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ముప్పిడి లక్ష్మి, ఎంపీటీసీలు చిడిపి చింతయ్య, పాపా నాగేశ్వరావు, నల్లజర్ల, పోతవరం సొసైటీ అధ్యక్షుడు కారుమంచి రమేష్, పెండ్యాల హరేరామకృష్ణ, మండల కన్వీనర్ గగ్గరశ్రీనివాస్, గ్రామ కమిటీఅధ్యక్షులు కానూరి ప్రసాద్, వాణిజ్యవిభాగం మండల అధ్యక్షులు మొత్కూరి శ్రీనివాస్, రైతు నాయకుడు పెండ్యాల వీరరాఘవులు, ముప్పిడి వెంకటరత్నం, పిచ్చుకల ప్రసాద్, సింహాద్రిబాపిరాజు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీలో విద్యుత్ వెలుగులు

పోతవరంలో నిర్మాణం పూర్తయిన జగనన్న ఇళ్లకు శుక్రవారం సాయంత్రం విద్యుత్ సర్వీసులు అమర్చి సరఫరాను ఎమ్మెల్యే తలారి ప్రారంభించారు. ఇందుకు దాదాపు రూ.75లక్షలు ఖర్చుయినట్టు అధికారులు తెలిపారు. ఏడీఏ రాజబాబు,ఏఇ బాపిరాజు ఆయనతో ఉన్నారు.

నిడదవోలు: అవినీతికి తావులేకుండా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న సంక్షేమ ప్రదాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి గెలిపించుకుందామని మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ అన్నారు. పట్టణంలో ఐదో సచివాలయ పరిధి 4వ వార్డులో శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ తిరిగి గత ప్రభుత్వానికి, ప్రస్తుత ప్రభుత్వంలో అందిస్తున్న సంక్షేయ పథకాలను వివరిస్తూ ప్రజలకు బుక్‌లెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ గంగుల వెంకటలక్ష్మి, జేఏసీ కన్వీనర్ షేక్ చాన్‌బాషా, పార్టీ పట్టణ అధ్యక్షుడు ముంగంటి కృపానందం, పార్టీ జిల్లా కార్యదర్శి మద్దిపాటి ఫణీంద్ర, కౌన్సిలర్లు గోపిరెడ్డి శ్రీనివాస్, కొత్తపల్లి సుప్రియ, పువ్వుల రతిదేవి, ఆలమురి భారతి గుర్రం శాంతిశ్రీ, దాకే అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉండ్రాజవరం: ఉండ్రాజవరం గ్రామ సచివాలయం–3 వద్ద సర్పంచ్ మెండే వెంకట్రావు అధ్యక్షతన శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో జరిగిన సంక్షేమ, అభివృద్ధి పనుల వివరాల సంబంధించిన డిస్‌ప్లే బోర్డును జిల్లా వ్యవసాయ సలమబూ మండలి అధ్యక్షుడు బూరుగుపల్లి సుబ్బారావు, జెడ్పీటీసీ సభ్యుడు నందిగం భాస్కర రామయ్య, ఆవిష్కరించగా, పార్టీ పతాకాన్ని వైస్ ఎంపీపీ నరహరిశెట్టి సరోజ ఎగుర వేవబూరు. జేసీఎస్ మండల కన్వీనర్ కఠారి సిద్దార్థ రాజు, పాలాటి శరత్‌బాబు, దోనేపూడి సుధాకర్, నాగళ్ల రాజేష్, ఎం.అనంత లక్ష్మి, దొడ్డా కోండయ్య, వి.గణేష్, గంటా వెంకన్న, హనుమంతు బాలాజీ, పిల్లి వెంకట్రావు, కరెళ్ల శ్రీనివాసరావు, వి.సురేష్, మారిశెట్టి నాగేశ్వరరావు, టి.బబుర్గవ ప్రసాద్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చాగల్లు: మల్లవరంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్సార్ సీపీ నాయకులు ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం పల్లె నిద్ర చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్సార్ సీపీ గౌరవాధ్యక్షులు, అధ్యక్షులు జుట్టా కొండలరావు, చెల్లింకుల దుర్గా మల్లేశ్వరరావు, మాజీ సర్పంచ్ లక్కంసాని సూర్యప్రకాశరావు, మాజీ సొసైటీ అధ్యక్షులు లక్కంసాని రామకృష్ణ, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

దేవరపల్లి: లక్ష్మీపురం దళితవాడలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్‌కు ఎందుకు జగనే కావాలి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దుర్గారావు పాల్గొని వైఎస్సార్ సీపీ పతాకాన్ని, సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆయన ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో పర్యటించి ఆంధ్రప్రదేశ్‌కు ఎందుకు జగనావాలి బ్రోచర్లను ఇంటింటికీ అందజేశారు. ముఖ్యనాయకులతో సమావేశం నిర్వహించి సమస్యలపై చర్చించారు. గ్రామంలో పల్లెనిద్ర చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సాదే సుబ్బారావు, మండల సచివాలయాల కన్వీనర్ కుసులూరి వెంకటసతీష్, ఈఓపీఆర్డీ ప్రభాకరరావు, సచివాలయ కార్యదర్శి ఎస్. రవికిషోర్, గృహసారథులు, గ్రామ వలంటీర్లు, పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నిడదవోలు రూరల్: పురుషోత్తపల్లి గ్రామ సచివాలయ పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షులు అయినీడి పల్లారావు పాల్గొని అభివృద్ధి బోర్డులను ఆవిష్కరించారు. పల్లారావు, జెడ్పీటీసీ సభ్యుడు కొయ్యే సూరిబాబు, సర్పంచ్ నేలపూడి నాగమణి, మాజీ ఎంపీపీ మన్యం సూర్యనారాయణ, సొసైటీ అధ్యక్షుడు సుంకవల్లి శ్రీహరి, నాయకులు పాల్గొన్నారు.

గోపాలపురం: సంజీవపురం గ్రామంలో సచివాలయం వద్ద శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వచ్చిన ఎంపీపీ వుండవల్లి సత్యనారాయణ వైఎస్సార్ సీపీ జెండా, అభివృద్ధి వివరాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. జెడ్పీటీసీ సభ్యురాలు కాకులపాటి లలిత, సర్పంచ్ ఇళ్ల శ్రీరామమూర్తి, మండలపార్టీ కన్వీనర్ పోతిరెడ్డి నాగరాజు,నాయకులు కాకులపాటి శ్రీను, కంకట బ్రహ్మానందం పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు శిక్షణ

నల్లజర్ల: విజయవాడలోని సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రో కెమికల్స్ ఇంజినీరింగ్, టెక్నాలజీ(సీపెట్) ద్వారా ఏబీసీ, ఈడబ్ల్యూఎస్ నిరుద్యోగులకు ఉచిత శిక్షణ, ఉపాధి కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఆ సంస్థ జాయింట్ డైరెక్టర్, హెడ్ డాక్టరు సీహెచ్ శేఖర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వెనుకబడిన తరగతుల జాతీయ ఆర్థికాభివృద్ధి సంస్థ సౌజన్యంతో పదో తరగతి ఉత్తీర్ణత కలిగి 18–35 ఏళ్ల ఉన్న నిరుద్యోగులకు పాలిమర్స్ టెక్నాలజీలో మెషీన్ ఆపరేటర్ అసిస్టెంట్, ప్లాస్టిక్స్ ప్రాసెసింగ్ కోర్సుల్లో 3 నెలల శిక్షణ ఇవ్వనుందన్నారు. అనంతరం సరిఫికెట్‌తోపాటు అనంతపురం, హైదరాబాదు, బెంగళూరు, హోసూరు, చైన్నై ప్రాంతాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్టు తెలిపారు. శిక్షణ కాలంలో ఉచిత, భోజన వసతితో పాటు ట్రెనింగ్ కిట్, యూనిఫాం, సెప్టీషూస్‌ను అందిస్తారన్నారు. అభ్యర్థులు తమ విద్యార్హత, కులం , ఆదాయం, ఆధార్, రేషన్ కార్డు, 4 పాస్‌పోర్టు సైజు ఫొటోలతో సీపెట్ ప్రతినిధి కె.సుందరావు, 93980 50255 నంబరుకు సంప్రదించి దరఖాస్తు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు.

చిరు వ్యాపారులకు సహాయం అందించాలి

నిడదవోలు: చిరు వ్యాపారులకు చట్ట ప్రకారం ప్రభుత్వం అందిస్తున్న అన్ని పథకాల ద్వారా వారు లబ్ధి పొందేలా అధికారులు సహాయ సహకారాలు అందించాలని మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ అన్నారు. పట్టణంలో మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం మున్సిపల్ కమిషనర్ కేవీ పద్మావతి అధ్యక్షతన నిర్వహించిన టౌన్ వెండింగ్ కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ వీధి వ్యాపారులు కూడా కామన్ ఇంటరెస్ట్ గ్రూపుగా ఏర్పడి బ్యాంక్ రుణాలు తీసుకొని తమ వ్యాపారాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. టౌన్ ప్లానింగ్ అధికారి సుప్రియ, ఫుడ్ సేఫ్టీ అధికారి రొక్కయ్య, ఆంధ్రాబ్యాంక్ మేనేజర్ సంతోష్, మెప్మా జిల్లా అధికారి మోహన్, మెప్మాసిటీ మిషన్ మేనేజర్ డి.శివప్రసాద్, కమ్యునిటీ ఆర్గనైజర్ వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ విజయమే లక్ష్యం

- హోమ్ మంత్రి తానేటి వనిత
- వైఎస్సార్ సీపీ నియోజకవర్గ స్థాయి సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న హోమ్ మంత్రి తానేటి వనిత

కొవ్వూరు: పార్టీ శ్రేణులంతా సమిష్టిగా పని చేసి రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయమే లక్ష్యంగా పనిచేయాలని రాష్ట్ర హోమ్ మంత్రి తానేటి వనిత సూచించారు. పట్టణంలో మంత్రి క్యాంపు కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం నిర్వహించిన నియోజకవర్గ స్థాయి వైఎస్సార్ సీపీ విస్తృత స్థాయి సమావేశంలో మంత్రి మాట్లాడారు. పార్టీకి దూరంగా ఉంటున్న వారిని సైతం దగ్గరకు తీసుకుని సమన్వయంతో పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేద్దామని పార్టీ శ్రేణులకు దిశ నిర్దేశం చేశారు. ఎన్నికల సమయం దగ్గర పడుతున్న నేపథ్యంలో పార్టీ శ్రేణులంతా చురుగ్గా పనిచేయాలని కోరారు. పార్టీ చేపట్టే అన్నీ కార్యక్రమాల్లోను నాయకులు, కార్యకర్తలు భాగస్వాములు కావాలని సూచించారు. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేయాలని సూచించారు. మరో నాలుగైదు నెలల్లో ఎన్నికల రానున్న నేపథ్యంలో పార్టీ బలోపేతం చేయడంపై నాయకులు దృష్టి సారించాలన్నారు. మాజీ ఎమ్మెల్సీ కోడూరి శివరామకృష్ణ మాట్లాడుతూ నాయకులంతా సమిష్టిగా పని చేసి పార్టీ విజయం కోసం కృషి చేయాలని కోరారు. ఎంపీపీ కాకర్ల నారాయుడు మాట్లాడుతూ రానున్నల్లో నాయకులంతా కార్యకర్తలకు ప్రజలకు దగ్గరగా ఉంటూ వారి సమస్యలు సత్వరం పరిష్కరించడంపై దృష్టి సారించాలని సూచించారు. మాజీ ఏఎంసీ చైర్మన్ బండి పట్టాభిరామారావు, కొవ్వూరు, చాగల్లు, తాళ్లపూడి మండల పార్టీ అధ్యక్షుడు సుంకర సత్యనారాయణ, చెల్లింకుల దుర్గామల్లేశ్వరరావు, కాకర్ల వెంకటేశ్వరరావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు రుత్తల భాస్కరరావు, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు చొటుపల్లి వీరన్నలు మాట్లాడుతూ కొవ్వూరు వనితను మళ్లీ గెలిపించుకోవడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. జెడ్పీ వైస్ చైర్ పర్సన్ పోసిన శ్రీలేఖ, చాగల్లు మండలం పార్టీ గౌరవ అధ్యక్షుడు జుట్టా ఏడుకొండలు, దొమ్మేరు పీఏసీఎస్ అధ్యక్షుడు ముదునూరి సూర్యనారాయణరాజు, పట్టణ పార్టీ గౌరవ అధ్యక్షుడు నగళ్లపాటి శ్రీనివాస్, నాయకులు కొమ్మిరెడ్డి పరశురామారావు, ఉప్పులూరి సూరిబాబు, యాళ్ల బాబురావు, బత్తి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమమే ధ్యేయం

- హోమ్‌శాఖ మంత్రి తానేటి వనిత
- మల్లవరంలో గడపగడపకూ మన ప్రభుత్వం



మల్లవరంలో సంక్షేమ పదకాలను ప్రజలకు వివరిస్తున్న మంత్రి తానేటి వనిత, నాయకులు

చాగల్లు: పేదల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని హోమ్‌శాఖ మంత్రి తానేటి వనిత అన్నారు. మల్లవరంలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తానేటి వనిత ఇంటింటికీ సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని వర్గాలకు మేలు చేస్తోందన్నారు. జెడ్పీ వైస్ చైర్మన్ పోసిన శ్రీలేఖ, వైఎస్సార్ సీపీ మండల గౌరవాధ్యక్షుడు, అధ్యక్షుడు జుట్టా కొండలరావు, చెల్లింకుల దుర్గామల్లేశ్వరరావు, మాజీ సర్పంచ్ లక్కంసాని సూర్యప్రకాశరావు, మాజీ సొసైటీ అధ్యక్షులు లక్కంసాని రామకృష్ణ, సర్పంచులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పేదలందరికీ సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు
- సమిశ్రగూడెంలో గడప గడపకూ మన ప్రభుత్వం



సమిశ్రగూడెంలో సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు, పార్టీశ్రేణులు

నిడదవోలు రూరల్: అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందిస్తూ పేదల ప్రజల జీవితాల్లో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వెలుగులు నింపుతున్నారని ఎమ్మెల్యే జి.శ్రీనివాసనాయుడు అన్నారు. సమిశ్రగూడెం సచివాలయం–1 పరిధిలో సర్పంచ్ దేశాబత్తుల జ్యోత్స్న ప్రియాంక, వైఎస్సార్ సీపీ గ్రామ, సొసైటీ అధ్యక్షుడు గజ్జరపు శ్రీరమేష్ ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు మెయిన్‌రోడ్డు, గీతామందిరం ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు అందిన సంక్షేమ పథకాలను వివరిస్తూ బుక్‌లెట్‌లను అందజేశారు. వైస్ ఎంపీపీ వడల రత్నకుమారి, ఎంపీటీసీ సభ్యురాలు అంగర ఝాన్సీరాణి, ఉపసర్పంచ్ గజ్జరపు నవరజిని, వైఎస్సార్‌సీపీ నాయకులు దేశాబత్తుల నాగు, వడల అంబేడ్కర్, రావిపాటి శ్రీనివాస్, ఎస్‌కె బాజీ, పంచాయతీ కార్యదర్శి ప్రకాశరావు, వార్డు సభ్యులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

గ్రామాలకు అయోధ్య రాముడి పూజిత అక్షతలు

నల్లజర్ల: అయోధ్య నుంచి వచ్చిన శ్రీరామ పూజిత అక్షతలు ప్రతి గ్రామానికి అందించే ఏర్పాటు చేస్తున్నట్టు విశ్వహిందూ పరిషత్ మండల శాఖ అధ్యక్షుడు కందుల రవిశేఖర్ తెలిపారు. అయోధ్యలో రాముడి విగ్రహానికి ప్రాణప్రతిష్టకు ముమ్మర ఏర్పాట్లు జరుగుతున్నట్టు చెప్పారు. ఈ క్రమంలోనే ఆలయంలో అక్షత పూజా కార్యక్రమాన్ని నిర్వహించి ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాన్ని ప్రారంభినట్టు చెప్పారు. ఈఅక్షతలను అన్ని గ్రామాలకు వెళ్లేలా చేసి ప్రజలను ఈ కార్యక్రమానికి రావాలని ఆహ్వానిస్తున్నట్టు చెప్పారు. సమరసతసేవా ఫౌండేషన్ ప్రచారక్ ఉప్పలపాటి మాధవరావు, బదిరెడ్డి నాగేశ్వరావు, వెల్లంకి రాఘవ, మద్దిపాటి శేఖర్, సవలం రామకృష్ణ, ఉన్నమట్ల వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో విద్యుత్ సమస్యలకు చెక్

- ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు
- విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన



మల్లేశ్వరం వద్ద విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయిడు

పెరవలి: దశాబ్ద కాలంగా గ్రామాల్లో వేధిస్తున్న విద్యుత్ సమస్యలను పరిష్కారం లభించిందని ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు పేర్కొన్నారు. మల్లేశ్వరం వద్ద విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో విద్యుత్ సబ్ స్టేషన్‌కి స్థలం ఇచ్చి ఏళ్లు గడచినా నిధులు మంజూరు కాకపోవడంతో ఏడు గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ సబ్ స్టేషన్ నిర్మాణానికి ఉత్తర్వులు ఇవ్వాలని ముఖ్యమంత్రిని ప్రత్యేకంగా విన్నవించడంతో రూ.3.54 కోట్లు మంజూరు చేశారని వివరించారు. ఈ సబ్ స్టేషన్ 33టు11 కేవీ సామర్థ్యంతో నిర్మితమవుతుందన్నారు. త్వరలోనే నిర్మాణం పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని వివరించారు. ఈ కార్యక్రమంలో స్థలదాత వంక రాజకుమారి, వంక రవి, ఎంపీపీ కార్చెర్ల ప్రసాద్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షులు వీరమళ్ళు సత్యనారాయణ, సర్పంచ్ బొలిశెట్టి రత్నమాల, పంతం సత్యనారాయణ, బొలిశెట్టి పట్టాబి వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

నిడదవోలును మోడల్ పట్టణంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

- మున్సిపాలిటీ ఏర్పడి 60 ఏళ్లు పూర్తి
- సంబరాలు చేసుకున్న పాలకవర్గ సభ్యులు



మున్సిపల్ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న చైర్మన్ ఆదినారాయణ

నిడదవోలు: నిడదవోలును మోడల్ పట్టణంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ అన్నారు. నిడదవోలు మున్సిపాలిటీ ఏర్పడి నేటితో 60 ఏళ్లు పూర్తయిన సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం పాలకవర్గ సభ్యులు సంబరాలు చేసుకున్నారు. మున్సిపల్ చైర్మన్ ఆదినారాయణ తన చాంబర్‌లో కేక్‌కట్ చేసి వేడుకలు జరుపుకొన్నారు. కౌన్సిల్ సభ్యులు, వివిధ శాఖల అధికారులు చైర్మన్ ఆదినారాయణకు శుభాకాంక్షలు తెలియజేశారు. మున్సిపల్ చైర్మన్ ఆదినారామయణ మాట్లాడుతూ ముఖ్యంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నాయకత్వంలో స్థానిక ఎమ్మెల్యే జి.శ్రీనివాసనాయుడు కృషితో నిడదవోలు పట్టణం అభివృద్ధి పథంలో సాగుతోందన్నారు. ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలుపుకొన్నారు. పురపాలకవర్గం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకు పట్టణంలో రూ.352.85 కోట్ల సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు అందించామన్నారు. పట్టణాభివృద్ధి కోసం రూ.371.33 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. ఈ కార్యాక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌సర్సన్లు గంగుల వెంకటలక్ష్మీ, యలగాడ బాలరాజు, మున్సిపల్ కమిషనర్ కేవీ పద్మావతి, కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి రైతును శాస్త్రవేత్తగా చేయడమే పొలంబడి లక్ష్యం

గోపాలపురం: ప్రతి రైతును శాస్త్రవేత్తను చేయడమే పొలంబడి ముఖ్య ఉద్దేశ్యమని జిల్లా వ్యవసాయశాఖ అధికారి ఎస్.మాధవరావు అన్నారు. పొలంబడి క్షేత్ర దినోత్సవంలో భాగంగా శుక్రవారం కొవ్వూరుపాడు ఆర్‌బీకే వద్ద రైతులతో ఆయన సమావేశమయ్యారు. ముఖ్యఅతిథిగా హాజరైన డీఏఓ మాధవరావు మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం వచ్చేలా రైతులకు ఆర్‌బీకేల ద్వారా అవగాహన కల్పిస్తున్నామన్నారు. కొవ్వూరు ఏడీఏ పి.చంద్రశేఖర్, సర్పంచ్ చిలకా లక్ష్మణస్వామి, ఎంపీటీసీ యడ్లపల్లి సూర్యనారాయణ, ఏఓ బి రాజారావు వ్యవసాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

పౌల్ట్రీ రైతుకి రుణ సాయం

కొవ్వూరు: పట్టణంలోని శ్రీరామ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ద్వారా వేములూరుకి చెందిన రైతు నక్కా చంద్రరావు కోళ్ల ఫారం ఏర్పాటు నిమిత్తం రూ.12.50 లక్షల రుణ సాయం చెక్కుని అందజేసినట్లు చైర్మన్ అక్షయపాత్ర శ్రీనివాస రవీంద్ర తెలిపారు. దీనిలో భాగంగా శుక్రవారం మొదటి విడతగా రూ.6.50లక్షలు చెక్కును రైతుకి అందజేశామన్నారు. సొసైటీ కార్యదర్శి బొర్రా రాధాకృష్ణ, త్రీ మెన్ కమిటీ సభ్యుడు బొడపాటి హనుమంతరావు, సూర్ల నగేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్, హెచ్ఐవీ రోగులపై వివక్ష తగదు



కొవ్వూరు కార్యక్రమంలో మాట్లాడుతున్న ఫస్ట్ అడిషన్ జూనియర్ సివిల్ జడ్జి జేబీటీఎస్ దేవి



గోపాలపురంలో ఎయిడ్స్ వ్యాధిపై మానవహారం నిర్వహిస్తున్న గురుకుల బాలికల పాఠశాల విద్యార్థులు

కొవ్వూరు: ఎయిడ్స్, హెచ్ఐవీ రోగులపై వివక్షత చూపవద్దని ఫస్ట్ అడిషన్ జూనియర్ సివిల్ జడ్జి జేబీటీఎస్ దేవి అన్నారు. మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సివిల్ జడ్జి జేబీటీఎస్ దేవి మాట్లాడుతూ ఎయిడ్స్, హెచ్ఐవీ రోగులపై వివక్షత చూపవద్దని సూచించారు. ఎయిడ్, హెచ్ఐవీ నియంత్రణపై ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఆసుపత్రి సూపరిండెంటెండ్ సాయి కిరణ్, న్యాయవాదులు ఎం.శ్రీవల్లి, పి.హరీష్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు. కొవ్వూరు ప్రభుత్వ సామాజిక ఆసుపత్రి వద్ద నుంచి విజయవిహార్ సెంటర్ వరకూ వైద్య శాఖ, లయన్స్‌క్లబ్‌ల ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆసుపత్రి సూపరిండెంటెండ్ సాయి కిరణ్, లయన్స్‌క్లబ్ సిబ్బంది తదిరుతులు పాల్గొన్నారు.

నల్లజర్ల: ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని నల్లజర్ల ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యులు, సిబ్బంది, ఏకేఆర్జీ ఫార్మసీ విద్యార్థులు అవగాహన ర్యాలీ నిర్వహించి, 50 మంది వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార కిట్లు అందజేశారు.

ఉండ్రాజవరం: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పీహెచ్‌సీ డాక్టర్ రాజనాల ప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు.

దేవరపల్లి: స్థానిక బీహెచ్ఎస్సార్ వీఎల్ఎం డిగ్రీ, పీజీ కళాశాల కరస్పాండెండ్ డి. సువర్ణరాజు సమక్షంలో విద్యార్థులు ఎయిడ్స్ అవగాహనా ర్యాలీ నిర్వహించారు. కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నిడదవోలు: స్థానిక ఎస్వీడీ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో శుక్రవారం ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్, డాక్టర్ డి.రుద్ర అధ్యక్షతన ఎయిడ్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులు, అధ్యాపకులు పట్టణంలో ర్యాలీ చేపట్టారు. అనంతరం స్థానిక గణేష్‌చౌక్ సెంటర్‌లో మానవహారం నిర్వహించారు.

గోపాలపురం: స్థానిక అంబేడ్కర్ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం వైఎస్సార్ జంక్షన్ వద్ద మానవహారం చేశారు.

చాగల్లు: బ్రాహ్మణగూడెంలో పీహెచ్‌సీ వద్ద ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. వైద్యాధికారి డాక్టర్ కె.నిషిత ఎయిడ్స్‌పై అవగాహన కల్పించారు.